ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	240 సెం. మీ. వరకు సెం. మీ.	1.50 4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అర్థికోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సరళాల్లో 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

బాధ్యతకు, దార్ఢ్యానికి మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్ రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్సు
1-8-1024 కవాడిగూడ, సికిందరాబాద్-3 ఫోన్: 77757

సంపుటి : 14 సంచిక 125 * సికిందరాబాద్ 10—2—1974 ఆదివారం * 6 పేజీలు : 14 పైసలు

గుజరాత్ మంత్రివర్గం రాజీనామా: రాష్ట్రపతి పాలన విధింపు

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకై కేంద్రం చర్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 [పి. టి. ఐ]

క్రాంత కాలంగా సంక్షోభాన్నెదుర్కొంటున్న గుజరాత్ నేటిరాత్రినుండి రాష్ట్రపతి పాలన క్రిందకు వచ్చినది.

రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షతన కేంద్రమంత్రి మండలి సమావేశమైన కొద్దిసేపట్లోనే రాష్ట్రపతి ప్రకటన వెలువడింది.

రాష్ట్రపతి ప్రకటనక్రింద రాష్ట్రవిధాన సభ రద్దయింది.

కలతలు, కలహాలతో అరాజకస్థితి ఏర్పడకుండానికి తోడురాజకీయ పరిణామాలు కూడా నట వెంట వచ్చివడంతో ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ రాజీనామా చేయడం రాష్ట్రపతిపాలన విధింపబడడం ఒకేరోజు జరిగిపోయింది.

పదవీ విరమణ చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయిపటేల్ విధానసభను రద్దు చేసి రాష్ట్రపతి పాలనను ఏర్పాటు చేయవలసిందిగా సిఫార్సు చేశారని రాష్ట్రపతి భవనం పత్రికా ప్రకటించారు.

గుజరాత్ గవర్నరు శ్రీ కె కె విశ్వనాథన్ చిమన్‌భాయి మంత్రిమండలి రాజీనామాను ఆమోదిస్తూ రాష్ట్రపతి పాలన విధి శాసనసభ్యులుగా తన నివేదికలో సూచించారు. గవర్నరు నివేదికను ఢిల్లీకి టెలిప్రింటర్ ద్వారా అందజేశారు.

మధ్యాహ్నం కేంద్ర మంత్రిమండలి రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశమై పరిస్థితి పరిశీలనకు ప్రత్యేకించి పంపిన న్యాయమంత్రి శ్రీ గోఖలే నివేదిక దృష్ట్యా సమగ్రంగా చర్చించింది.

మంత్రిమండలి రాజీనామా అనంతరం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడవచ్చునని గవర్నరు తన అభిప్రాయం వెలిబుచ్చారు.

శ్రీ చిమన్‌భాయి పటేల్ ముఖ్యమంత్రి పదవికి కేంద్ర అధిష్ఠానవర్గం ఆమోదంతోనే రాజీనామా చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు దాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ చెప్పారు.

రాష్ట్రంలోమామూలు పరిస్థితులను పునరుద్ధరింపజేయడం ప్రధాన ఆశయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆయన ప్రత్యర్థులు అక్కడి పరిస్థితులను గూర్చి ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉన్నారని ఆయన అన్నారు.

కేంద్రమంత్రి మండలి ఉపసంఘం సమావేశమైనప్పుడు ప్రధానే కాక హోమ్ మంత్రి కూడా లేరు. ఆయన పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల క్రితం జరుగుతుందని గోఖలే నివేదికపై చర్చించిన ఉపసంఘ సమావేశం అనంతరమే శ్రీ చిమన్‌భాయ్ రాజీనామా సమర్పించారు.

శ్రీ చిమన్‌భాయ్ పత్రికా విలేకరులు గోష్ఠిలో సుదీర్ఘమైన ప్రకటనచేస్తూ అందోళనలో పోలీసు కాల్పులకు గురియై మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. బూటీలు గృహదహనాలు సాగించే వారిపై ప్రజల ప్రాణాలు అసువులు కాపాడడానికి కాల్పులు జరుపడం అనివార్యమైన పని అయిన అన్నారు.

అనేకకుటుంబాలు ఆందోళనలోచేరి పరిస్థితి ఉద్రిక్తంచేసి హింసాకాండకు దారితీశాయని ఆయన అన్నారు.

నియంత్రణ రేఖ పెరుగడంవల్ల ప్రజలు ఇబ్బందులు పాలైనమాట వాస్తవమే గాని ధరల వ్యతిరేకోద్యమం పారంభించిన మిగతా 8 వ పేజీలో

అహమదాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వు చట్టవిరుద్ధమని తీర్పు

అహమదాబాద్ ఫిబ్రవరి 9 (పి టి ఐ)

కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కాల్పులు జరపవచ్చునని అహమదాబాద్ పోలీసుకమిషనర్ జారీచేసిన ఉత్తర్వు చట్టవిరుద్ధమైనదని గుజరాత్ హైకోర్టు మొన్న తీర్పు చెప్పినది. తీర్పుపై పత్రికా ప్రకటనను ప్రిమ్‌కోర్టుకు అపీలు చేసుకోవడానికి కూడా హైకోర్టు అనుమతి నిరాకరించినది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 144 వ సెక్షన్ క్రింద జారీచేసే కర్ఫ్యూ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిని కాల్చడానికి ఎవ్వరికి అధికారంలేదనీ, ఈ సెక్షన్ క్రింద జారీచేసే ఏ నిషేధాజ్ఞలనైనా ఉల్లంఘించినవారిని ప్రాసిక్యూట్ చేయడానికి మాత్రమే 188 వ సెక్షన్ క్రింద అధికారం ఉందని హైకోర్టు డివిజన్ బెంచి పేర్కొన్నది.

పోలీసు కమిషనర్ ఉత్తర్వు చెల్లనిదనటంలోనూ పతిపక్ష కాంగ్రెస్ కార్యకర్త శ్రీ జె ఎం పటేల్ దాఖలు చేసిన రిట్ దరఖాస్తుపై డివిజన్ బెంచి పై విధంగా తీర్పు చెప్పినది.

గుజరాత్‌లో పరిస్థితి పరిశీలనకు రేపు జయప్రకాశ్ పయనం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

గుజరాత్‌లో పరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఈనెల 11వ తేదీన అహ్మదాబాద్‌ను సందర్శిస్తారు.

గుజరాత్‌కు చెందిన సర్వోదయ కార్యకర్తలతో అక్కడి పరిస్థితిని గురించి సవివరంగా చర్చించిన పిమ్మట ఆయన ఈ నిర్ణయం గైకొన్నారు.

పరిస్థితి పరిశీలనకు పూర్వం ఆంధ్రపై తన అభిప్రాయాన్ని తెలపడానికి ఆయన నిరాకరించారు.

అరాచక చర్యల ద్వారా కేంద్రాన్ని బలహీనం చేయడానికి యత్నం

సంక్షోభపరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రజలు సమైక్యంగా ఉండాలని ప్రధాని ఉద్ఘాటన

కడక్ ఫిబ్రవరి 9 (పి.టి.ఐ.)

దేశవ్యాప్తంగా హింసాకాండను, అరాచకాన్ని రెచ్చగొట్టాలని కొన్ని పతిపక్ష పార్టీలు కొందరు స్వప్రయోజనపరులు, మరికొన్ని మతశక్తులు ప్రయత్నిస్తున్నాయని, దేశాన్ని సోవలిజం వైపునకు నడిపిస్తున్న కేంద్ర పథకాన్ని బలహీనపరచాలనే ఉద్దేశ్యంతో ఈ హింసాకాండ ఆందోళనలు జరుగుతున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు.

ఇక్కడికి సమీపంలో రూపారద్ద బహిరంగసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాల్గొంటూ పై విధంగా పేర్కొన్నారు.

దారిద్ర్యాన్ని దేశంనుండి పారద్రోలడానికి పంచవర్ష సంపత్తితంగా కృషిచేయాలని, ముఖ్యంగా వస్తువుల కొరత ధరల పెరుగుదల ప్రపంచమంతటా ఉన్నందువల్ల ఈ ఆర్థిక సమస్యలను ఎదుర్కొనడానికి ప్రజలు ఐకమత్యంతో వ్యవహరించాలని అమె అన్నారు.

ఒరిస్సాలో కొత్తగా ఏర్పడిన పగతట్టి పార్టీని గురించి ప్రధాని ప్రస్తావిస్తూ ఈ పార్టీ లక్ష్యాలేమిటో. ఈ పార్టీని స్థాపించిన నాయకులు ప్రజలలో ఎంత పలుకుబడిగలవారో ప్రజలకే తెలుసునని, స్వతంత్రపార్టీ సోషలిజాన్ని వ్యతిరేకించాలంటే మహారాజులపార్టీ అని అన్నారు.

ప్రభుత్వ విధానాలను పతిపక్షాలు విమర్శించడం తప్పుకాదు. కాని ప్రస్తుత పరిస్థితులను తమ స్వప్రయోజనాలకై వినియోగించుకుంటూ ఈ పార్టీలు ప్రజలకు మంచి చెడ్డలను కలిగిస్తున్నాయని అమె అన్నారు.

కొన్ని పొరుగుదేశాలూ, దూరదేశాలు మనదేశ భద్రతకు విఘాతకర్మలకు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన ఉత్కళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి నందిని శతపథి ప్రసంగిస్తూ రాష్ట్ర సత్వరాభివృద్ధికి కృషిచేయగల కాంగ్రెస్‌కే వోటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజలు, విద్యార్థుల విజయోత్సాహం

అహమదాబాద్ ఫిబ్రవరి 9 (పి టి ఐ)

చిమన్‌భాయి మంత్రివర్గం రాజీనామా చేసినదని తెలియడంతోనే ప్రజలు హర్షాతిశయంతో గుంపులు గుంపులుగా వీధి పోకలు సాగకుండా చేశారు. గులాల్ చల్లుకున్నారు. సాయంత్రం 6 గంటలకల్లా 99 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

భావనగర్‌లో విద్యార్థులు వీధులలోకి వచ్చి మిఠాయి పెట్టారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ జనార్దన్ ఠాకూర్ చిమన్‌భాయి రాజీనామాపట్ల హర్షం ప్రకటిస్తూ తన నిరసన ప్రకటించడం ముందు ఆయన తలఒగక తప్పలేదన్నారు.

ఇంతమంది అమాయకుల రక్తం చిందడానికముందే మన్నారగా తమ నిరసనను తెలిపి ఉండాల్సింది అన్నారు. ఈ నిరసనను తెలిపిన డాక్టర్ అనిల్‌దేశాయి అన్నారు.

ఇది ప్రజావిజయమని ఓడిపోయిన మంత్రి వర్గ సభ్యుడు శ్రీ జయంతిమెహతా అన్నారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి విద్యార్థులను ప్రజలను అభినందించారు.

ఉపకోష్ఠ విధేయాన్నాంతో విద్యార్థులు ప్రజలు తీరిగి పుట తీశారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పీలూ మోడీ వారణాసి నుండి ఒక పత్రికా ప్రకటనచేస్తూ చిమన్‌భాయి మంత్రివర్గం రాజీనామా "నేడు జరగవలసిన పని" అన్నారు.

అనేక పట్టణాలలో హింసాకాండ, కాల్పులు: మరి నలుగురి మృతి

అహమదాబాద్, ఫిబ్రవరి 9 (పిటిఐ)

ధరల వ్యతిరేకోద్యమానికి గురియైన చిమన్‌భాయి పటేల్ మంత్రివర్గం అధికారం కుంటి వైదొలగినప్పటికీ అహమదాబాద్ పోలీసు కాల్పులలో అహమదాబాద్‌లో ఇద్దరు బరోడాలో ఒక్కరు పాటాలు కోల్పోయారు.

ఇప్పటికి గుజరాత్‌లో పోలీసు కాల్పులలో మరణించినవారిసంఖ్య 48కి చేరుకున్నది.

గుంపులు గుంపులుగా దుకాణాలను, పోస్టాఫీసులను పోలీసు బారికేడ్లను ధ్వంసం చేసిలూటీలు సాగించారు తగులబెట్టారు. అనేకచోట్ల రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగాయి. రాయపూర్‌లో ద్వంద్వపోలీసు కమిషనర్, సబ్ఇన్స్పెక్టర్ ముగురు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు.

సైనిక ప్యూహేక్షణలో ఉన్న నగర మంతటా రాత్రి 8 గంటలనుండి కర్ఫ్యు ఉదయం 6 గంటల దాకా కర్ఫ్యూ ఉంది.

బరోడాలో 25 వేల మంది ప్రభుత్వ బస్సులపై దాడి చేయగా పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు. ఇద్దరు గాయపడ్డారు. రేపు ఉదయందాకా బరోడాలోని కొన్ని ప్రాంతాలలో కర్ఫ్యూ విధించారు.

సూరత్‌లో కారోడ్ లో కూడా కాల్పులు జరిగాయి. ఒకరి మృతిదేహాన్ని ఊరేగింపులో తీసికెళ్ళుతున్న సమయంలో పోలీసు స్టేషన్‌పై దాడి జరుగడం వల్ల ఈ కాల్పులు జరిగాయి. కలాకలెక్టరు తీవ్రంగా గాయపడారు. అన్ని సర్వీసులను బందు చేశారు. 250 మందిని అరెస్టు చేశారు.

భుజ్‌లో విద్యార్థులు పార్టీమీ టుసభ్యుడు డాక్టర్ ఎం. ఎం. మెహతా ఆస్పత్రిని ధ్వంసం చేశారు. వీధిదీపాలను బద్దలు కొట్టారు. పంచాయతీ భవనంపై దాడి చేశారు. దెబ్బతిన్న కోర్టు వర్నిచర్‌ను తగులబెట్టారు.

'న్యూస్‌ప్రింటు సరఫరా పరిస్థితి మెరుగుపడే అవకాశం శూన్యం'

ఐ.ఇ.ఎన్.ఎస్ అధ్యక్షుడు శ్రీ. ఎం. మాథ్యూ అభిప్రాయం

కొట్టాయం, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ.)

న్యూస్ ప్రింటు సరఫరా రాయితీలతో సీడ్ (డి.జి.సి.ఆర్.ఎస్) అధికారులు సత్వరం అందాలని ఏర్పాటుచేసుకొని వారి వరతులకు అంగీకరించే తప్ప ఇప్పటి న్యూస్ ప్రింటు సరఫరా పరిస్థితి మెరుగుపడజాలదని ఇండియన్ ఈనెస్పేపర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ కె ఎం. మాథ్యూ నేడిక్కడ అభిప్రాయపడ్డారు.

కొట్టాయం ప్రెస్‌క్లబ్ వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయన పై విధంగా అభిప్రాయపడ్డారు.

వర్తమాన సంవత్సరంలో మన దేశానికి ఇతర దేశాలనుండి సుమారు ప్రింటు సరఫరా అవుతుందంటూ కార్పొరేషన్ అధ్యక్షుడు ఇటీవల చేసిన వక్తవ్యం అసత్య పూరితమైనదని అయన అభివర్ణించారు.

ఇప్పటివరకు 59 వేల టన్నుల న్యూస్ ప్రింటు దిగుమతికి మాత్రమే అర్హతమైన ఉత్తరువులు జారీ అయినప్పటికీ అవి కూడా కుదిరాయి కాని ఇంతకంటె హెచ్చు మొత్తానికి కాదని శ్రీ మాథ్యూ అన్నారు.

ఫ్రాన్స్ నుండి 27 కోట్ల ఫ్రాంకుల రుణం

పారిస్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

ఫ్రాన్స్ మన దేశానికి వస్తురూపంలోను, సర్వీసుల రూపంలోను, 27 కోట్ల 40 లక్షల ఫ్రాంకులమేరకు రుణాన్ని మంజూరు చేసినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

గత నాలుగేళ్లలోనూ మన దేశానికి ఫ్రాన్స్ నుండి లభించే సహాయం రెండింతలైంది.

ఈ 274 మిలియన్ ఫ్రాంకుల రుణంలోనూ దాదాపు సగం మన దేశంలోని భారీ పరిశ్రమల అభివృద్ధికి, భారీ యంత్ర పరికరాల కొనుగోలుకు వినియోగిస్తారు.

మద్రాస్‌లో ఘర్షణ పడిన గుంపు బాష్పవాయు ప్రయోగం

మద్రాస్ ఫిబ్రవరి 9 (పి.టి.ఐ.)

మద్రాస్‌లోని ఒక బస్తీలో మర్జాఉపడిన గుంపు చెదరగొట్టడానికై నేడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించగా ఇద్దరు వ్యక్తులు గాయపడారు.

బస్తీలో ఒక హోటల్ వాళ్ళకులు, ఆ హోటల్ సమీపానగల కాలేజి విద్యార్థులకు ఏదోవివాదం పై తగాదా వచ్చి వారు ఒకరిపై మరొకరు రాళ్ళు, అట్టుకలు సోడా సీసాలు విసరుకున్నారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

మూలిపై క్రిమినల్ కేసు ఉపసంహరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9

తెలంగాణా సిబ్బంది సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. మూలిపై తెలంగాణా ఆందోళన సందర్భంగా రాష్ట్ర పభుత్వం పెట్టిన ఒక క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు.

పార్టీ అభ్యర్థులపై పోటీ చేసే కాంగ్రెస్ వాదులు బహిష్కరణ

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (పిటిఐ)

పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీచేస్తున్న కాంగ్రెస్ వాదులు దేనికి అధికారులైనా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీయుత ఎం. రాంచంద్రశేఖర్ పి.సి.సి.లకు పంపిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

క్రమశిక్షణలో ఉల్లంఘించినవారిని వెంటనే ఎ.ఐ.సి.సి. దృష్టికి తీసుకురావాలని అధ్యక్షులవారిపై పెంటనే కఠినచర్య గైకొనటానికి వీలుంటుందని అమె అ సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

అదేదిని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీయుత ఎం. రాంచంద్రశేఖర్ పి.సి.సి.లకు పంపిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

స్వయం ఉపాధికై 31 మంది గిరిజనులకు నగదు పంపిణీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

స్వయం ఉపాధిపథకంక్రింద 31 మంది షెడ్యూల్డు తెగవారికి 2500 రూపాయల చొప్పున ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు పంపిణీచేశారు.

సంపంలోని బలహీనవర్గాలకు సహాయం చేయడమే పథకం విధానమని ఆయన చెప్పారు.

మార్చినెలకు 3 లక్షల టన్నుల చక్కెరవిడుదల

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (పిటిఐ)

వచ్చే మార్చి నెలలో నిర్ణీత కోటాకు 3 లక్షల టన్నుల చక్కెరను విడుదల చేయనున్నట్లు ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ మధ్య ఇక్కడ విలేకరులతో చెప్పారు.

ఈ మధ్యలో 2 లక్షల టన్నులు లెవీ 1 లక్ష 5 వేల టన్నులు స్వేచ్ఛా వాణిజ్యానికి కేటాయించారు.

మహారాష్ట్రేతరులకు బొంబాయిలో రక్షణకు ముఖ్యమంత్రి హామీ

బొంబాయి ఫిబ్రవరి 9 (పిటిఐ)

బొంబాయిలోని మహారాష్ట్రేతరులకు రక్షణచేయడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నాయక్ నిన్న హామీఇచ్చారు. భాషా ప్రయుక్త అల్పసంఖ్యాకవర్గాల పతినిధులతో నిన్న మాట్లాడుతూ రాష్ట్రంలో భయాందోళనలను సడలింపును తొలగించడానికి పథకాన్ని అన్ని విధాలా చర్యలు గైకొనగలదని ముఖ్యమంత్రి హామీఇచ్చారు.

జనవరి 26వ తేదీన నగరంలో జరిగిన సంఘటనలపై పోలీసు స్పెషల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ దర్యాప్తు జరుపగలరని శ్రీ నాయక్ చెప్పారు.

16నుండితమిళనాడులో జూనియర్ డాక్టర్ల సమ్మె

మదురై, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

ఏహేతుకమైన తమ కోర్కెలను పభుత్వం అంగీకరించకపోతే ఈనెల 16వ తేదీ నుండి రాష్ట్రవ్యాపంగా నిరవధిక సమ్మెకు జూనియర్ డాక్టర్ అఖిలభారత సమాఖ్య తమిళనాడులోని నిర్ణయం గైకొన్నది. ఈ నెల 16వ తేదీనుండి తమిళనాడులో తటస్థ 'నిరసనవారం' సరఫరానికి కూడా మదురులో జరిగిన సమావేశంలో తీర్మానించారు.

1వ నుండి నిరవధికసమ్మెకు డాక్టర్ల సన్నాహాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

ఈనెల 16వ నిరవధికసమ్మెను పారంభించడంద్వారా దేశవ్యాపంగా ప్రత్యక్ష చర్యకు పాల్పడుతున్నట్లు లగడ పత్రం చేసిన తమ నిర్ణయాన్ని పునరుద్ఘాటించడానికి అఖిల భారత రెసిడెంట్ డాక్టర్ల సంఘాల సమాఖ్య అడ్‌హాక్ కమిటీ రేపు ఇక్కడ సమావేశం కానున్నది.

ఢిల్లీ చండీగఢ్, పుదుచ్చేరి, అలీగఢ్ వారణాసిలలో కేంద్ర పభుత్వ ఆధ్వర్యానగల 11 ఆస్పత్రులకు చెందిన జూనియర్ డాక్టర్ల సమ్మెకు మద్దతుగా తాము ఈనిర్ణయం సమర్థించివచ్చినదని సమాఖ్య పతినిధి ఒకరు నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

పిబ్రవరి 16వ తేదీనాటికి పత్యక్ష చర్యకు తలపడాలని, అంతవరకు ఎటువంటి చర్యకు పూనుకోరాదన్న నిర్ణయం పట్ల గతనెల 8 నవీరా టయిన అడ్‌హాక్ కమిటి సమావేశంలో విన్నవి పాయాలు వ్యక్తం చేశారు.

ఆరోగ్య, వైద్య మంత్రిత్వశాఖతో తమ విన్నవాన్ని పరిష్కరించుకోవడానికి జూనియర్ డాక్టర్లకు కొంత వ్యవధిని అవకాశాన్ని ఇవ్వడానికి తమ ఆందోళన కార్యక్రమాన్ని ఈనెల 16వరకు వాయిదా వేసుకోవలసివచ్చినదని ఆ పతినిధి వివరించారు.

ఉద్యోగ పరిస్థితులు మెరుగు పరచాలని జూనియర్ ఒకే రీతిలో జీతాలు చెల్లించాలని కోరుతూ దాదాపు మూడువేల మంది జూనియర్ డాక్టరు సమ్మె చేస్తున్నారు.

ఢిల్లీలోని మొత్తం నాలుగు వైద్య కళాశాలల విద్యార్థులు కూడా జూనియర్ డాక్టర్ల సమ్మెకు మద్దతుగా నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.

సమ్మెచేస్తున్న డాక్టర్లు అంతర్ గాయ్ యేట్ విద్యార్థులు ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ సి ఎస్. రామచంద్రన్ దక్షిణాదిమంత్రిని నేడిక్కడ తగులబెట్టారు.

అమెరికా పెట్టుబడి పెట్టే ఎత్తుగడ

ఇండియా అభివృద్ధికి ఎరువుల కొరతవల్ల చక్కెర ఉత్పత్తి తగ్గే ప్రమాదం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఫిబ్రవరి 9

రసాయనిక ఎరువులకొరతవల్ల దేశకు వచ్చిందే తూమ్మలో తుంట తగులుతుందని దీనివల్ల చక్కెర ఉత్పత్తి 20 శాతం తగ్గే ప్రమాద లేకపోలేదని లోగనే నిజామాబాద్ చక్కెర ఫ్యాక్టరి ఉన్నతాధికారులకు చెప్పారు. రైతులు గామాలలో చల్లవలసిన ఎరువులైన పెంటవగైరాలను అధికంగా వాడాలని ఆయన కోరారు.

చేశారు. ఉప్పుందంపై ఢిల్లీలో ఈనెల 18వ తేదీన సంతకాలు జరుగుతాయని భావిస్తున్నారు. ఉప్పుదాన్ని అమెరికా పార్లమెంటు సభ్యులు కొందరు వ్యతిరేకిస్తున్నప్పటికి సంతకాలు జరగడ భాయమని మొయినిహాన్ ధృఢవిశ్వాసం వెలిబుచ్చారు.

భారతదేశ ప్రైవేట్ రంగంలో అమెరికా పెట్టుబడి పెట్టే సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

పి ఎల్-480 పథకం రూపాయి నిధులతో సంబంధించిన ఒప్పందం పై సంతకాలు జరిగిన అనంతరం భారతదేశంలో ప్రైవేటు రంగంలో సహకరిస్తూ మూడు పథకాలకు పెద్ద మొత్తాలలో అమెరికా పెట్టుబడి వెలువడనున్నది.

భారత దేశంలో అమెరికా రాయబారి డేనియల్ పి మొయినిహాన్ నిన్న ఇక్కడ భారతీయ విలేకరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో పైవివరాలను తెలియజేశారు.

అమెరికా పెట్టుబడిపెట్టే పథకాలేమిటో ఆయన పేర్కొనలేదు. పెట్టుబడి ఏమేరకు ఉంటుందో కూడా చెప్పలేదు. పెద్ద మొత్తాలలో పెట్టుబడిపెట్టే పథకాలు అనిమాత్రమే ఆయన చెప్పారు.

పి ఎల్-480 పథకం రూపాయి నిధుల ఒప్పందంలోని పధానాంశాల గురించి మొయినిహాన్ అమెరికన్ పార్లమెంటరీ కమిటీలతోను పార్లమెంటు ఉభయ సభల సభ్యులతోను చర్చలను దాదాపు పూర్తి

చమురుగనుల అన్వేషణ కృషిలో అమెరికా సహకారానికై సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (పిటిఐ)

అమెరికా భారతదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటంవల్ల వాణిజ్య సాంకేతిక రంగాలలో ఇతోధిక సహకారానికి దోహదం ఏర్పడుతుందని భారత రాయబారి శ్రీ ఎన్ కౌల్ మొన్న ఇక్కడ అన్నారు.

అమెరికా దేశాంగ సంబంధాలమండలి సమావేశంలో పసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. అమెరికా నుండి తాము ఏయే రంగాలలో సహకారాన్ని ఆశిస్తున్నారోకూడా ఆయన వివరించారు. పపంచంలో అనేక ఇతర దేశాలలోనే దమురు సంపదకొరతవల్ల ఇండియా కూడా దెబ్బతిన్నదనీ, కూడాయిలకోసం ఇండియా దిగుమతులపై ఆధారపడవలసిరావడమే ఇందుకు కారణమని శ్రీ కౌల్ అన్నారు. దమురు సమస్యను ప్రాంతీయంగా కాకుండా, అవసరం, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞాన బాధ్యత మొదలగు ఇతర సమస్యలతోపాటు పపంచ పాతిపదికపై పరిష్కరించుకోవాలని ఇండియా అభిలషిస్తున్నదని శ్రీ కౌల్ అన్నారు. తీరసమీప పాంతాలలో దమురు నిక్షేపాల అన్వేషణ విషయంలో అమెరికా సహకారాన్ని ఇండియా హర్షిస్తుందని ఆయన అన్నారు.

పంచాంగం

ఆదివారం, ఫిబ్రవరి 10

శ్వేతశ్రీ చాంద్రమాన ప్రమాది నామ సంవత్సర మాఘ కృష్ణ దశమి సాయం త్రం గం. 5-44 నిముల వరకు తదుపరి పంచమి ఉదయం ఉత్తర గం.7-37 నిముల వరకు. తర్వాత హస్త పర్యంతం మధ్యాహ్నం గం 8-48 నిముల నుండి 5-16 నిముల వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకృత్య లేవన్ కూ శ్రీ దా రంగ సంబంధ వివయములకూ గృహప్రవేశమునందు మార్పులకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు జ్యోతిషి ఉపద్రవములకు, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ఔషధ రంగ సభలకూ శుభముకాదు

వ్యాపార రంగం- నిండి బంగారములు స్థిరాస్తులు, చీరలు, ధర తగ్గును. మావెలు కూడెగింబలు, ప్రత్తి, ఆనపనారయధాతధ ముగామందును.

ఆంధ్ర భూమి

ఆదివారం, 10 ఫిబ్రవరి, 1974

ఎట్టకేలకు రాజీనామా

గుజరాత్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్‌జీ ఎట్టకేలకు రాజీనామా చేసి గుజరాత్ ప్రజల్ని కరుణించారు.

గురువారంనాడు ఒకానొక రిట్ పిటిషన్‌పై తీర్పుచెబుతూ గుజరాత్ హైకోర్టు అహమ్మదాబాద్ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వు ఒకటి చెల్లనేరదని కొట్టి పారేసింది:- కర్ఫ్యూ సమయంలో ఎవరైనా దాన్ని అతిక్రమించడానికి ప్రయత్నిస్తే పోలీసు కాల్పులకు గురిఅయే ప్రమాదం ఉందని కమిషనర్ హెచ్చరించారు:- అనగా కర్ఫ్యూను వ్యతిరేకించినవారిని పోలీసులు కాల్చివేయవచ్చునన్న మాట:- హైకోర్టు డివిజన్‌బెంచి ఈ విషయంలో ఒక సంస్థా కాంగ్రెస్ కార్యకర్త పెట్టుకున్న రిట్ దరఖాస్తును ఆమోదిస్తూ కర్ఫ్యూ ధిక్కరించిన వారిపై కాల్పులు జరిపే అధికారం ఎవరికి లేదని, అలాంటి వేరస్థుణ్ణి నిర్బంధంలోనికి తీసుకొని కేసుపెట్టే అధికారం మాత్రమే ఉందనీ స్పష్టం చేస్తింది— తీర్పుపై సుప్రీం కోర్టుకు అపీలు చేసుకొనే అవకాశాన్నికూడా నిరాకరించింది:- యిలాంటి సందర్భాలలోనే సామాన్యులకు మానవ హక్కుల పట్ల ఆశావిశ్వాసాలు తిరిగి అంకురిస్తాయి.— "కనబడితే కాల్చివేసే" వర్మానా జారీచేసిన అహమ్మదాబాద్ పోలీస్ కమిషనరు ఇప్పుడుచెప్పే సంజాయిషీ ఏమిటి:— ఆ విధంగా కాల్పులకు గురియైన అభాగ్యులకు తిరిగి ఎలా న్యాయం చేకూరుతుంది:- కమిషనరూ, ఆతని పోలీసు బటులూ, తమ దోషాన్ని అంగీకరించాలి:- అన్యాయంగా కాల్పులకు గురియైన వారికి నష్ట పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలి -

చిమన్‌భాయ్‌జీ సంగతి సరే సరి:- ఆఖరిక్షణంవరకూ ముఖ్యమంత్రి కుర్చీని వదలలేదు సరికదా, అటు సూర్యుడిటు పొడిచినా తాను పదవినుండి దిగే ప్రసక్తిలేదని ధంకా బజాయించి చెప్పారు:- మంత్రివర్గంలోనే మూసలం ఉద్భవించి ఐదుగురు మంత్రులు పదవులు వదులుకున్నారు:- నలుగుర్ని చిమన్ భాయ్‌జీ డిస్‌మిస్ చేయిస్తే, మరొక మంత్రి రాజీనామా చేశారు:- ప్రజల్ని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తూ అదనపు పోలీసు బలాల్ని, చివరకు మిలిటరీ పటాలాలనూ, రప్పిస్తూ బందూకుల సహాయంతో అధికారాన్ని కాపాడుకొనేందుకు చిమన్ భాయ్‌జీ సిద్ధమైనారు:- సైనిక దళాలు అహమ్మదాబాద్ నగరంలో ప్రవేశించాక ప్రజలు వాళ్లపట్ల ఎలాఅనుస్పందించారు? ఒక ప్రత్యక్ష విలేకరి కథనం ప్రకారం ప్రజలు, "మిలిటరీ జవానులకు స్వాగతం! వాళ్లమన సోదరులు మనకు కావలసింది తిండి:- అంతేకాని తుపాకిగుళ్లు కావు:— తుపాకి గుళ్ళను బ్లాక్ మార్కెట్ వ్యాపారులకూ, మంత్రులకూ, ప్రత్యేకించాలి" అంటూ నినదించారట:- యింత జరిగినప్పటికి తన మంత్రివర్గం ప్రజావిశ్వాసాన్ని నిండుగా చూరగొంటున్నదని చిమన్ భాయ్‌జీ అందరికి హామీఇచ్చారు (గతంలో యిలాగే ప్రవర్తించిన మరొక రాష్ట్రం మేధావి ముఖ్యమంత్రి మనకు తెలుసును) అక్రమ నిలువదారుల మీదా, బ్లాక్‌మార్కెట్ వర్తకుల మీదా చర్య తీసుకోవడానికి బదులుగా వారితోనే తాను కొంతసాంగత్యం పెట్టుకున్నట్లు వచ్చిన అభియోగాన్ని తిరస్కరిస్తూ చిమన్ భాయ్‌గారు యిలా అన్నారు:- "అలాంటి అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది." అయన మృదు మధుర పదజాలాన్ని గమనించాలి:- సంఘ శత్రువులను ఆయన కనీసం ఘాటుగా బెదరించనైనా లేదు:- అలాంటి వాళ్లను కఠినంగా శిక్షిస్తామని హామీకూడా యివ్వలేదు - అటు గుజరాత్ తగలబడుతుంటే చిమన్ భాయ్‌జీ నిశ్చునములుతూ కూర్చొని తన అధికారానికి భంగం రాకుండా పథకాలు వేసుకున్నారు.

చిమన్ భాయ్‌జీ కేవలం తన అధికార రక్షణమీదనే దృష్టి పెట్టుకొని వ్యవహరించారు:- పరిస్థితులు ఎంత దారుణంగా తయారయినా కేంద్ర నాయకులు ఉదాసీనంగా ప్రవర్తించారు:- పైగా గుజరాత్ పరిణామాలు అధిష్ఠానవర్గానికి ఆశ్చర్యం కలిగించాయి:— అందులోనే మళ్ళీ అదోరకం సంతృప్తి తెచ్చుకున్నారట:- డిసిడెంట్ మంత్రులు మంత్రి వర్గంనుండి వైదొలగారు గనుక చిమన్ భాయ్‌జీ యింకా నిరాఘాటంగా తన పథకాలను అమలుజరిపి శాంతి భద్రతలను తిరిగి స్థాపించగలరని ఢిల్లీ నాయకులు అంచనా వేసుకున్నారట - అన్నీ పొంతన కుదరని భావాలూ, అంచనాలూ:- పార్టీలో చిమన్ భాయ్‌జీకే మెజారిటీ ఉంది గనక అతణ్ణి ఎలా తొలగించాలా అని చివరిదాకా అగ్రనాయకులు తటపటాయించారు:- అధికారార్హతకు మెజారిటీ ఒక్కటే గీటురాయి అయితే మధ్యప్రదేశాల నిరంకుశ ప్రభువులను సైతం ప్రజాస్వామ్య వాదులనవలసివస్తుంది:- తాబేదారు లెప్పుడూ పదవిలో ఉన్న ప్రభువునే సమర్థించి ఆశయిస్తారు:- అంతమాత్రాన వాళ్లది సుపరిపాలన అనడం హాస్యాస్పదం:- గుజరాత్‌లో అనవసరంగా బోలెడంత రక్తపాతం జరిగింది:- యింకొక క్షణంకూడా కుర్చీలో కూర్చోవడానికి సాధ్యంకాని పరిస్థితి వచ్చాకనే చిమన్ భాయ్‌జీ రాజీనామా చేశారు:— ఇక తరువాత ఘట్టం రాష్ట్రపతి పాలన.

త్వరలోనే కోడిగుడ్డు మార్కెటింగ్ ఫెడరేషన్ ఏర్పాటుచేసే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 9

వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో కోడిగుడ్డ మార్కెటింగ్ ఫెడరేషన్‌స్థాపించే అవకాశం ఉన్నది

స్మాల్ స్కేల్ అండ్ పెంచిసంస ఏర్పాటు చేసిన కోళ్ల పెంపకందారుల దినోత్సవానికి పాల్గొన్న వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ డి బాపారెడ్డి ఈ విషయం తెలియజేశారు

కోడిగుడ్డ మార్కెటింగ్‌లో దళారీలు విపరీతంగా లాభాలు పొందుతున్నారని ఆయన చెప్పారు. కోళ్ళపెంపకందారులను, వినియోగదారులను దళారీలనుండి కాపాడే సంకల్పంతో పతి రాష్ట్రంలోను కోడిగుడ్డ మార్కెటింగ్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం దాదాపు తుదిరూపం ఇచ్చినదని ఆయన చెప్పారు

రాష్ట్రంలో ప్రస్తుతం 60కోట్ల గుడ్డు ఉత్పత్తి అవుతున్నదనీ ఐదవ ప్రణాళిక చివరకు దీనిని 120కోట్ల గుడ్డకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన చెప్పారు ఐదవ ప్రణాళిక చివరకుదేశంలో 1400కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా ఆయన చెప్పారు.

స్థానిక మార్కెట్‌లో గుడ్డధరా తగ్గడం తాత్కాలికమైనదని దీనివల్ల కోళ్ళ పెంపకందారులు నిరాశ్యం చెందనవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంనుండి గుడ్డను ప్రధానంగా బొంబాయి మద్రాసువంటి నగరాలకు ఎగుమతి చేస్తున్నారని. పానిక కేంద్రంపై దృష్టి కేంద్రీకరించడంద్వారా గుడ్డ ఎగుమతి పద్ధతిలో మార్పులేర్పాలని ఆయన సూచించారు

అంతకుముందు స్మాల్‌స్కేయిన్ అండ్ పెంచ్ సంస వెల్ఫేర్‌ఆఫీస్ మేనేజర్ శ్రీ ఎం. వి ఆర్. రెడ్డి అధ్యక్షతన జరిగిన కోళ్ళపెంపకందారుల పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకోడానికి ఇలాంటి దినోత్సవాలు పయోజనకరమవుతాయని ఆయన అన్నారు.

ఆంటనగరాలలోని సుమారు 200మంది కోళ్ళపెంపకందారులు ఈ సమావేశానికి హాజరైనారు.

15నుండిఖమ్మంజిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 9

ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఫిబ్రవరి 16న హైదరాబాదు నుండి ఖమ్మం వెళ్లారు. ఆరోజు ఉదయం 11-30 గంటలకు ఖమ్మం జిల్లా కేంద్ర సహకారబ్యాంకు భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. మ. 12-30 గంటలకు పారిశ్రామిక అభివృద్ధి పాంతానికి ప్రారంభోత్సవం చేస్తారు. పాయంత్రం 3 గంటలకు జిల్లా పరిషత్ సభ్యులనుద్దేశించి పసంగిస్తారు సాయంత్రము 4 గంటలకు రాష్ట్ర ఉపాధ్యాయుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. 5-30 గంటలకు బార్ అసోసియేషన్ సభ్యుల నుద్దేశించి పసంగిస్తారు. 6 30 గంటలకు బహిరంగసభలో పసంగిస్తారు. మరుసటిరోజు మధిర, కల్లూరు వెళ్లారు సత్తుపల్లిలో కొత్త తాలూకాకు ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడినుండి బయలుదేరి అశ్వారావు పేట, బయ్యన్న గూడెం లకు వెళ్తారు.

ముఖ్యమంత్రి 17వ తేదీన భద్రాచలం వెళ్లారు. ఆతర్వాత ఆరోజు ఉదయం 11 గంటలకు మనుగూరులో కొత్త తాలూకాను ప్రారంభోత్సవం చేస్తారు. సాయంత్రము 3 గంటలకు పాలంచలో రక్షిత మంచినీటి సరఫరాకు పారంభోత్సవం చేస్తారు. పౌర సన్మానంలో పాల్గొంటారు. 4 గంటలకు పాల్వంచలో స్పాంజ్ ఐరన్ ప్లాంటుకు పారంభోత్సవం చేస్తారు. 4-30 గంటలకు కొత్తగూడెంలో పాలశీతల కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తారు. 6.30 గంటలకు కొత్తగూడెంలో పౌరసన్మానంలో పాల్గొంటారు. 18 వ తేదీన ఆయన రాజధానికి తిరిగి వస్తారు

11 నుండి కేశవగిరిలో బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9

చెన్నరాయని గుట (కేశవగిరి) పెద్దగుట్ట కేశవస్వామి బ్రహ్మోత్సవాలు 11వ తేదీ సోమవారంనాడు ప్రారంభమై 19వ తేదీ మంగళవారం వరకు సాగుతాయి.

16వ తేదీన కళ్యాణోత్సవం జరుగుతుంది.

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

(1 వ పేజీ తరువాయి)

వారు హింసాకాండ ప్రజ్వరిలకుండా చూడడంలో విఫలురైనారనికూడా ఆయన అన్నారు.

తన మంత్రివర్గం రాష్ట్రాభివృద్ధికోసం దైకొన్న వివిధ చర్యలను ఆయన వివరించారు తన మంత్రివర్గ అనుచరులతో సంప్రతించినమీదట ఇవాళ మధ్యాహ్నమే రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నానని శ్రీ పటేల్ తెలిపారు

శ్రీ చిమన్‌భాయి పటేల్‌కు వ్యతిరేకంగా వచ్చిన తిరుగుబాటుకు బయటివారికంటే శ్రీ మనశ్శామ్‌దాస్ ఓరూ మంత్రివర్గానికి వ్యతిరేకంగా పదారోద్యమం నడిపించిన ఆయన, పూర్వ అనుయాయులైన డాక్టర్ అమృలాల్‌భాయి పభృతులే ప్రధాన కారకులైనారు.

డాక్టర్ దేశాయితోపాటు మరి ముగ్గురిని నిన్ననే శ్రీ పటేల్ తన మంత్రివర్గంలో నుండి తొలగించారు నిన్ననే మరొక మంత్రి వైదొలగారు ఇవాళ మరికొలుగురు మంత్రులు డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ శాంతిలాల్‌మియాతో సహా పటేల్‌మంత్రి మండలిని రద్దుచేయించారు

గత మాసారంభంలో జనసంమందిరల వ్యతిరేకోద్యమం పారంభంకావడం జనవరి 10న అహమదాబాద్ బంద్ జరపడంతో మతత్రివర్గంలో చీలికలు పారంభమైనాయి.

జనవరి 29 నాటికి 40 మంది పోలీసు కాల్పులలో మరణించారు రాష్ట్రవ్యాపంగా మరో బంద్ జరిగింది. రెండు రోజుల క్రితమే గుజరాత్ యూనివర్సిటి విద్యార్థులు, టీచర్లు పదవుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె పారంభించారు.

గుజరాత్ కాంగ్రెస్ శాసనసభా పార్టీలో జరిగిన రహస్య వోటింగులో శ్రీ చిమన్ భాయ్‌పటేల్ నెగినట్టు ఎ.ఐ.సి.సి పరిశీలకుడు శ్రీ స్వరణ్‌సింగ్ పకటించడం అత్యాత పటేల్ మంత్రి మండలి ప్రత్యామ్నాయ చేయడం పాలకులెరిగినదే అయితే ఎవరికి ఎన్ని వోట్లు వచ్చినదీ ప్రకటించలేదు శ్రీ పటేల్ ఎన్నికైన మరుక్షణం నుండే కలతలు ప్రారంభమయినాయి

కొందరు కాంగ్రెస్‌వాదులే తన రాజీనామా నుండి ఏదో సాధిద్దామనుకొంటున్నారు గాని "అవకాశవాదులను" పతిపాదించి తిరుగామని శ్రీ పటేల్ ఇవాళ పకటనలో అన్నారు.

లాలాగూడ వర్క్‌షాప్ విస్తరణకై విజ్ఞప్తి

సికిందరాబాద్, ఫిబ్రవరి 9

స్థానిక లాలాగూడ లోకో వర్క్‌షాపును విస్తృతపరిచి, దాని అభివృద్ధికి వెంటనే చర్యలు గైకొనవలసిందిగా పభుత్వానికి సూచించాలని దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి యాదగిరి, రైల్వే సిబ్బందిసంఘం కార్యదర్శి శ్రీ ఎం. యాదగిరి రైల్వే కన్వెన్షన్ కమిటికి విజ్ఞప్తి చేసారు

పార్లమెంటు సభ్యుడు కన్వెన్షన్ కమిటి అధ్యక్షుడు శ్రీ బి. ఎస్ మూర్తి నాయక త్వాన ఇటీవల ఇక్కడికి వచ్చిన కమిటి సభ్యుల బృందాన్ని కలుసుకున్నప్పుడు వీరు పైవిధంగా విజ్ఞప్తి చేసారు

1980వ సంవత్సరపు సమ్మె సందర్భముగా ఉద్యోగాలు కోల్పోయిన కడుగురు ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకితీసుకోవాలని 1973 జూలై 17వ తేదీన ఫౌండ్రి షాప్‌లో కలాసీ రఘునాథ్ మృతిచెందిన ఘటనపై సిబిఐ చేత దర్యాప్తు జరిపించాలని, మౌలాలి, వర్క్‌షాప్ లాలాగూడ పాంతాలలో రైల్వే ఆస్తుల దొంగతనాలను అరికట్టాలనికూడా వారు కన్వెన్షన్ కమిటిని కోరారు.

నెలాఖరులోగా సమస్యల పరిష్కారానికి చర్యలు

ఆదిలాబాద్ జిల్లా పంచాయతీరాజ్ టీచర్ల విజ్ఞప్తి

సంగారెడ్డి, ఫిబ్రవరి 9

ఆదిలాబాద్ జిల్లా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

జిల్లా పరిషత్తులోనూ, పంచాయతీసమితిలోనూ ఉపాధ్యాయుల పట్ల అమర్యాదకరంగా వరిస్తున్నారనీ, ఈ వైఖరి ఇంకా కొనసాగిస్తే సహించేది లేదనీ పేర్కొంటూ ఆసమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

జి పి ఎఫ్ లాపను పదినెలలుగాఇవ్వని ఇంకిమెంట్ల మంజూరు, శిక్షణపొందిన పట్టభద్రులైన ఉపాధ్యాయులకు ఇంకిమెంటు మంజూరు మొదలైన సమస్యలను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని, జిల్లా పరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేసారు.

7 సంవత్సరాల సర్వీసుకల టి ఇడి టీచర్లకు 200 రూపాయల జీతం పొందే సెకండరీ గ్రేడ్ టీచర్లకూ సంబంధించి సెకండ్ గ్రేడ్ ఉత్తర్వు సవరించాలనీ, టి ఇడి కలిగిన ఉపాధ్యాయులకు పూర్తి జీతం ఇచ్చే పద్ధతి కొనసాగించాలనీ, భాషా ఇండక్షనులకు కాపు డల్, డాయింగు ఎలిమెంటరీ గ్రేడ్ టీచర్లకు సెకండ్ గ్రేడు పర్యాయనీ; జూనియర్ తెలుగు పండితులకు 181-240 రోజు ఇర్యాలనీ; 1978 సెప్టెంబరు 9వ తేదీనాటి మూక ఉమ్మడి సెలవును 'లీవ్' గా పరిగణించాలనీకోరుతూ తీర్మానించారు.

ధర పెరుగుదలవల్ల చమురు ఉత్పత్తిచేసే,వాడుకునేదేశాల ఆర్థిక సుస్థిరతకు ప్రమాదం

ప్రపంచబ్యాంకుఅధ్యక్షుడుమక్‌నమారాహెచ్చరిక

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 9 రాయిటర్,

చమురు ధరలు విపరీతంగా పెరగడం వలన ఇటు చమురు ఉత్పత్తిచేసే దేశాలు అటు చమురు వినియోగించే దేశాలలో ఆర్థికరంగం సుస్థిరతకు ముప్పు ఏర్పడుతుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రాబర్ట్ మక్‌నమారా హెచ్చరించారు

అంతర్జాతీయ వ్యవహారాల న్యూజీలాండ్ సంస న్యూజీలాండ్ అర్థశాస్త్రవేత్తల సంఘ సంయుక్త సమావేశంలో మక్‌నమారా నిన్న పసంగిస్తూ ఆర్థిక సంక్షోభాన్ని నిరోధించవలసినట్లయితే భారతదేశం వంటి దేశాలకు 1974 నుండి అనేక సంవత్సరాలవరకు దీర్ఘకాలిక పాతిపదికపై సులభ వడ్డీతులతో కూడిన అదనపు సహాయం పెద్దమొత్తాలలో అవసరం కాగలదని చెప్పారు.

అర్థికంగా కొత్త పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోవడానికి పర్యవసాన దేశాలకు యూరప్ దవ్యమార్కెట్టు ఇతర అంతర్జాతీయ పెట్టుబడి మార్కెట్టు, అంతర్జాతీయ దవ్యనిధి నిధులను సమకూరుస్తామని ఆయన అన్నారు.

ఈ సమస్యను ప్రపంచ బ్యాంకు పరిశీలిస్తున్నదనీ, అదరణీయమయిన పరిష్కార మార్గాలను అన్వేషించవలసిఉందని ఆయన చెప్పారు

పెట్రోల్ దిగుమతులపై భారతదేశ వ్యయం 1973 సంవత్సరంలో 41 కోట్ల 60 లక్షల డాలర్లనుండి వర్తమాన సంవత్సరంలో 135కోట్ల డాలర్లకు పెరుగుతుందని మక్‌నమారా చెప్పారు.

ఇక చమురు ఉత్పత్తిచేసే దేశాలకు ఎదురయ్యే సమస్యలను పస్తావిస్తూ భవిష్యత్తుగురించి పెరిగిన ఆదాయాన్ని లాభసాటి కార్యక్రమాలపై పెట్టుబడి రూపంలో వినియోగించడం ఎలా అనే విషయాలు ఆందోళన కలిగిస్తాయని ఆయనచెప్పారు.

నల్లగొండ జిల్లాలో దొంగసారా వ్యాపారం అరికట్టాలని విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 9

నల్లగొండ జిలాలో శాంతిభద్రతలకు భంగకరంగా తయారైనదొంగసారా వ్యాపారాన్ని అరికట్టడానికి వెంటనే తగుచర్యలు గైకొనాలని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ బి. రామకృష్ణ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

దొంగసారా వ్యాపారులకు తమ వ్యాపారం సాగించడానికి అవరోధం ఏర్పడినప్పుడు గుండాలను దిగుమతి చేసుకొని దాడులకు పూనుకుంటున్నారని తెలుపుతూ దీనికి ఉదాహరణగా దేవరకొండ తాలూకా ఇంజమూరు గ్రామస్థులను ఈ గుండాలు దేశ కొట్టించడాన్ని పేర్కొన్నారు.

ఈ గుండాలకు స్థానిక భూస్వాముల మద్దతు కలదని ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో ఆరోపించారు. ఈ గుండాలు స్థానిక హరిజనులను కొట్టారని పేర్కొన్నారు.

దేవులకై నిక్సన్‌ను ఒత్తిడి చేయరాదని న్యాయమూర్తి తీర్పు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

రహస్య సమాచారంగల వైట్‌హౌస్‌టేపు రికార్డులకు సెనేట్ వాటర్‌గేట్ విచారణ సంఘానికి స్వాధీనం చేయాలనే విషయంలో ఒత్తిడి చేయరాదని ఒకజడ్జి నిన్న తీర్పు ఇవ్వడంతో అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌కు కోర్టులో ఒక విజయం లభించింది.

మాజీవైట్‌హౌస్ అధికారి జాన్‌డీన్‌తో నిక్సన్ జరిపిన సంభాషణలకు సంబంధించిన టేపులను తమకు అందజేయాలనీ కోరుతూ సెనేట్ వాటర్‌గేట్ విచారణ సంఘం వేసిన అప్పీలును జడ్జి గెర్హార్డు గెస్సెల్ కొట్టివేశారు

టేపులను విడుదల చేయించడానికై పస్తుతానికు వాటర్‌గేట్ విచారణసంఘం కోర్టులో పరాజయం పొందడం ఇది రెండవసారి టేపులను పరిశీలించే అధికారం తమకు ఉన్నట్టు వాటర్‌గేట్ విచారణ సంఘం రుజువు చేసుకోలేకపోయిందని జడ్జి గెస్సెల్ అన్నారు

టేపులను సెనేట్ కమిటికి స్వాధీనం చేసినపక్షంలో అందరి రహస్య సమాచారం బయటికి పొక్కిపోతుందనీ, అందువల్ల ఈ కేసులో నేరస్థులపై ఉన్న ప్రాసిక్యూషనకు భంగం వాటిల్లుతుందనీ నిక్సన్ పక్షపు న్యాయవాదులు వాదించారు.

టేపులలోని సమాచారాన్ని బహిర్గతం చేయడంవల్ల వాటర్‌గేట్ వ్యవహారంలో అధ్యక్షుడు నిక్సన్ పాత్రపట్ల ప్రజలలో తీవ్రాభిపాయాలు ఏర్పడతాయనీ వైట్ హౌస్ అధికారులుకూడా అన్నారు.

నిర్మల్‌లో కొత్త బస్సు స్టాండు నిర్మాణం

నిర్మల్, ఫిబ్రవరి 9

4లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మల్‌లో కొత్తగా బస్సు స్టాండునునిర్మించాలన్న పతిపాదన ఆర్. టి. సి. పరిశీలనలో ఉన్నది.

ఆర్. టి. సి చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ ఇటీవల నిర్మల్ బస్‌స్టాండును సందర్శించి వెళ్ళిపోయిన పిదప మాజీ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఈ విషయం వెలడించారు.

ప్రస్తుత బస్సుస్టాండును విస్తరించేయడానికి సంబంధించిన సరిపోనందున వేరేచోట బస్సు స్టాండునునిర్మించాలనినిర్ణయించారు.

ఇనస్పెక్షన్ బంగళాకు ఎదురుగాఉన్న పి డబ్ల్యు డి కాంపౌండులోగాని, ధర్మసాగరం చెరువు పక్కన జాతీయ రహదారి మార్గం సమీపంలోగాని దీన్ని నిర్మించవచ్చు.

దేశంలోని లక్షలాది చిన్న తరహా రైతులకు సౌకర్యాలకల్పనముఖ్యం

తిరుపతిలో వ్యవసాయ విశ్వవిద్యాలయాల సంఘం వార్షికసభలో ఫ్లైచరు వివరణ

తిరుపతి, ఫిబ్రవరి 9 పిటిఐ

1979లో సామాన్య ప్రజలు సహనాన్ని కోల్పోయేరీతిగా ఆహారధాన్యాల కొరత, వాటికై పేనుగులాట, దుకాణాలు, ఆహారధాన్యాల దుకాణాల లూటీలు, ప్రజల ప్రభుత్వ ఆస్తులకు నష్టం, శాంతి భద్రతలను పరిరక్షించవలసిన పరిస్థితి ఏర్పడ్డాయనీ, 1974లో, రాబోయే సంవత్సరాలలో పరిస్థితులు యింకా విషమించే ప్రమాదం ఉందనీ భారతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల సంఘం అధ్యక్షుడు హర్యానా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎ ఎల్ ఫ్లైచర్ నేడిక్కడ పసంగిస్తూ హెచ్చరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాల సంఘం ఐదవమహాసభలో పసంగిస్తూ శ్రీ ఫ్లైచర్ పై హెచ్చరిక చేశారు.

మనదేశంలో సాలుసరి వ్యక్తిగత ఆదాయం 450రూపాయలు మాత్రమే కాని ఆహార మాత్రం విపరీతంగా పెరగిపోతోంది. గడచిన నాలుగు పంచవర్ష పణాళికలూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పన యత్నం విఫలమైనంత కాలికపోవడంతో విద్యావంతులైన విద్యావంతులు కాని నిరుద్యోగులసంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. ఆహారపరిస్థితిని గురించి కొందరు మనదేశం స్వయంసమృద్ధిని సాధించిందనీ యితర దేశాలకు సైతం మనం ఆహారధాన్యాలను ఎగుమతిచేయగల్గుతామనీ అంటున్నారు దేశంలోని దాదాపు 25కోట్లమంది పజలు రోజుకు ఒకపూట భోజనానికి కూడా నోచుకొని పరిస్థితిలో యిది సాధ్యమా? అని ప్రశ్నించారు. శ్రీ ఫ్లైచర్.

ఇంతవరకూ వ్యవసాయరంగంలో సౌకర్యాలన్నీ పెద్దభూస్వాములకలిందాయి ఈ పరిస్థితి పూర్తిగా మారిపోవాలి, లక్షలాదిగాఉన్న చిన్నవ్యవసాయదారులకు సర్వ సౌకర్యాలనూ కల్పించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలసిన అవసరంయిప్పుడు ఎంతైనాఉంది అన్నారాయన వ్యవసాయ సంస్కరణలు, భూసంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు జరపడం అవసరం అని కూడా శ్రీ ఫ్లైచర్ అన్నారు

పాలకా ప్రజల ప్రభుత్వాలు తమ వ్యవసాయవిశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల విమాత్రమూ శ్రద్ధవహిస్తున్నట్లుకనబడలేదు దానికితోడు ఉన్నత సాయిలో చేశాన్న నిర్ణయాలను క్రింది అధికారులు వమ్ము చేస్తున్నారు అన్నారాయన.

సమాజతాంత్రికదళ్ పిలుపుపై బంగ్లాదేశ్ అంతటా హర్తాల్

ఢాకా, ఫిబ్రవరి 9 (పిటిఐ)

తమ కోర్కెలకు మద్దతుగా జాతీయ సమాజతాంత్రికదళ్ నిన్న అరుగంటల సేపు హర్తాల్‌కు ఇచ్చిన పిలుపు ఫలితంగా ఢాకా నగరంలో పజాజీవనం స్తంభించిపోయింది దేశవ్యాప్తంగా జరిగిన హర్తాల్ మొత్తంమీద ప్రశాంతంగా గడచిపోయింది.

బెదురుమదురుగా దౌర్జన్య సంఘటనలు సంభవించినట్టు దువపడని వార్తలు పేర్కొంటున్నాయి కాని నగర పోలీసులు నిన్న సాయంత్రం వరకు వివరాలేవీ పకటించలేదు.

ముందుజాగత్త కోసం నగరం నివిడి పాంతాలలో సాయుధ పోలీసులు గస్తీ ఏర్పాటుచేశారు.

ఉదయం 6గంటలనుండి మధ్యాహ్నం 12గంటలవరకుజరిగిన హర్తాల్‌లో అన్నిదుకాణాలను, మార్కెట్లను మూసివేశారు. రోడ్లపై రిక్షాలు ఇతర శకటాలు కానీ కనిపించలేదు నగరంలో ప్రభుత్వ రోడ్డు రవాణాసంస్థ బస్సులు కొద్దిసంఖ్యలో మాత్రం తిరిగాయి.

హర్తాల్ పూర్తిగా విజయవంతమైనదని జాతీయ సమాజతాంత్రికదళ్ పతినిధి చెప్పారు. సుమారు నాలుగువందలమందిని మా పార్టీ కార్యకర్తలను పోలీసులుఅరెస్టు చేసినట్టు ఆ పతినిధి చెప్పారు.

29 కోర్కెలకు మద్దతుగా హర్తాల్‌కు పిలుపు ఇచ్చారు భారత-బంగ్లాదేశ్ ఒప్పందాన్ని రద్దుచేయడం, ధరల పెరుగుదలను అరికట్టడం, మూడువందల రూపాయలు కనీస వేతనంగా నిర్ణయించడం, అధికార పక్షం నాయకుల అక్రమాలపై గురించి దర్యాప్తు జరిపాలన్నవి ముఖ్యమైన కోర్కెలు.

నిన్న సాయంత్రం నగరంలోని పల్టన్ మైదానంలో జరిగిన బహిరంగసభలో పార్టీ నాయకులు పసంగిస్తూ తమ కోర్కెలను మార్చి 15వతేదీలోగా పభుత్వం అంగీకరించకపోతే పభుత్వాన్ని కూలదోయడానికి దేశవ్యాపంగా భారీఎత్తున ఉద్యమాన్ని పారంభిస్తామని పకటించారు

దేశరక్షణలో పైలట్‌ల గురుతర బాధ్యత

నగర శిక్షణా కేంద్రం సమావర్తనోత్సవంలో వైమానికదళం ప్రధానాధికారి మెహ్రా ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 9

విమాన లోదకత్వంలో శిక్షణ పూర్తి చేసిన 60 మంది పైలట్ అధికారులు వైమానికదళం ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. మెహ్రా నేడిక్కడ జరిగిన సమావర్తనోత్సవంలో దృఢీకరణ పతాలను, అధికారచిహ్నాలను బహూకరించారు.

"దేశ సరిహద్దులను కాపాడటం మీ విద్యుక్త ధర్మం" అని శ్రీ మెహ్రా ఈ సందర్భంలో వారి నుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు. తమ విధిని నిర్వహణలో ఉన్నత శిఖరాల నందుకోవానికి ఊపిరిసలుపనంతో శ్రమించి పనిచేయవలసిఉంటుందని ఆయన అన్నారు. జాతీయ భద్రతనే వీరు తమ పరమావధిగా భావించాలని ఆయనఅన్నారు.

క్లిష్టతరమైన ఆర్థిక పరిస

చిత్రభూమి

588 భారతీయ చిత్రాలు పశ్చిమ దేశాలకు ఎగుమతి

భారతీయ చలనచిత్రాలకు అఫ్ఘనిస్తాన్, శ్రీలంక, టాంజానియా, సింగపూరు, కాయిలాండ్, ట్రినిడాడ్, ఇంగ్లాండులలోనూ, పశ్చిమ ఆసియా దేశాలలోనూ మంచి గిరాకీ ఉన్నది.

1972 నవంబరు 1వ తేదీ నుండి ప్రభుత్వ వాణిజ్య సంస్థలద్వారా మన చలన చిత్రాల ఎగుమతి ప్రారంభమైంది. అప్పటినుంచి ఈ సంస్థ 588 చలన చిత్రాలను ఎగుమతి చేసింది.

1972 నవంబరు 1వ తేదీ నుంచి 1973 అక్టోబరు వరకు ఇంగ్లండు, బెల్జియం, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా, మంగోలియాలలో భారతీయ చలనచిత్ర వారోత్సవాలు అరు ఏర్పాటయ్యాయి.

* * *

'బంట్రోతు భార్య'

ఇద్దరు ప్రాణమిత్రులు తలసి ఏదేవో మాట్లాడుకున్నారు. ఏమేమో అవుదామని కలలు కన్నారు. వారి ఎదబాటుకు యిద్దరు స్త్రీలు కారణం అయ్యారు. మగవాడి జీవితాన్ని బాగుచెయ్యాలన్నా, పాడు చెయ్యాలన్నా స్త్రీయే ముఖ్యకారణం అని తెప్పే చిత్రం గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు సమర్పిస్తున్న 'బంట్రోతు భార్య'.

దాసరి నారాయణరావు దర్శకత్వం వహిస్తున్నారు. దాసరినారాయణమూర్తి, అల్లు అరవింద్ నిర్మాతలు.

చలం, కృష్ణంరాజు, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు మాడా వెంకటేశ్వరరావు, విజయనిర్మల, శ్రీ విద్య మాస్టర్ కాంతం, పుష్పకుమారి మున్నగు వారు నటించారు.

కెమెరా: ఎం. కన్నప్ప, ఆర్ట్: భాస్కరరాజు, మాటలు: బాలు, ఈ చిత్రం నవయుగ పిలింస్‌వారి ద్వారా విడుదల అవుతుంది.

* * *

నటుడు జయకృష్ణ నిర్మిస్తున్న చిత్రం

ఏకపాటి నటుడు జయకృష్ణ, పరిస్థితుల ప్రభావంవలన చిత్రరంగానికి దూరమై ప్రసుతం నిర్మాణరంగంలో అడుగుపెట్టారు. జె. కె. ప్రొడక్షన్స్ పేరుతో సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

శ్రీ ఎన్. యస్. రావు ఈ చిత్ర దర్శకుడు. కృష్ణ కథానాయకుడు. నటి, దర్శకురాలు, కవి విజయనిర్మల, వాయిత్ర కాజాబాబు అదిగాగల వారుకూడా తారాగణంలో ఉన్నారు. రచయిత వీటూరి సంగీతం: సత్యం, కూర్పు: ఎస్. పి. ఎస్ వీరప్ప.

జనవరి ఆఖరువారంలో రికార్డింగ్‌తో ప్రారంభమయ్యే ఈ చిత్రానికి కె. యస్. నాయుడు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

"కృష్ణవేణి"

తలపాటి గోపీగోపికృష్ణ మూవీస్ పతాకం కింద నిర్మిస్తున్న చిత్రం "కృష్ణవేణి"...

ఇంతవరకు నాలుగుపాటలు రికార్డు చేశారు. జనవరి పద్నాలుగ్గిదినుంచి శ్రీశైలంలో అవుట్‌డోర్ షూటింగ్ జరిపారు.

వాణిశ్రీ, కృష్ణంరాజు, ప్రధానపాత్రలు నిర్వహిస్తున్నారు. వీరుగాక గుమ్మడి, రాజబాబు, రావికొండలరావు, మాడ, సారథి, మంజులాభారతి, అంజలిదేవి నిర్మల మొదలైనవారు కూడా పాల్గొంటున్నారు. సంభాషణలు, లోతి ముంత శివరామకృష్ణ, పాటలు: కన్నప్ప, సంగీతం: విజయ భాస్కర్, కళ, సూరన్న, ఎడిటింగ్: మార్తాండ్ దర్శకత్వం వి. మధుసూదనరావు లక్ష్మీపిలింస్ విడుదల.

* * *

"ఖైదీ బాబాయ్" ప్రీమియర్‌షో

ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ వారి ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ చిత్ర వారి ఖైదీ బాబాయ్ రంగుల చిత్రం ప్రీమియర్‌షో వచ్చే గురువారం రాత్రి 8-30 గంటలకు వెంకటేశ్వర థియేటర్‌లో జరుగుతుంది. పతకు ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు. హీరో కోదండపాణి హాజరవుతారు.

అసోసియేషన్ వారు ఈ సందర్భంలో సభ్యులను చేర్చిందే కార్యక్రమం చేపట్టారు. చేరదలచినవారు సంఘకార్యదర్శి బి. కిషన్ 18-5-116 పూల్‌బాగ్ హైదరాబాద్ ఫోన్ 46072తో సంప్రదించవచ్చు.

యూరప్ రాజధానులలో భారత చిత్రోత్సవాలు

చలనచిత్ర ఆర్థిక సహాయ సంస్థ ఈ మధ్య యూరప్ దేశాల రాజధానులలో పలు చిత్రోత్సవాలను ఏర్పాటు చేసినది. ఈ ఉత్సవాలలో సంస్థ ఆర్థిక సహాయంతో నిర్మాణమైన చిత్రాలను ప్రదర్శించారు. ఉదాహరణకు పారిస్‌లో జరిగిన ఉత్సవంలో 'గరమ్‌హవా', మాయా దర్పణ్, ఉస్కి రోటీ, సారాఆకాష్, దూర్‌దేశ్, సంస్కార్ చిత్రాలను ప్రదర్శించారు. అమెరికా దేశంలోని ముఖ్యపట్టణాలలో కూడా ఇటువంటి ఉత్సవాలు నిర్వహించాలని సంకల్పించారు. పారిస్‌లో ఈ చిత్రాలు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలందుకున్నాయి.

సంస్కార్, గరమ్ హవా చిత్రాలు ముఖ్యంగా ఇటీవల ఆకర్షించినవి భారతీయ చిత్రాలు ఎగుమతులలో [illegible] గాక భారతీయులసమస్యలను ఆలోచనలను తీసుకుని నిర్మించిన చిత్రాలు రావాలని అక్కడివారు కోరుతున్నారని పారిస్ ఉత్సవాలకు హాజరైనచిత్ర గరమ్ హవా దర్శకుడు ఎం. ఎస్. సత్యు, చెప్పారు.

* * *

'సీతారామరాజు' షూటింగ్ పూర్తి

పద్మాలయా పిక్చర్స్ కోసం కృష్ణ సినిమాస్కోపులో భారీ యెత్తున సమర్పిస్తున్న "అల్లూరి సీతారామరాజు" వర్ణచిత్రం షూటింగ్ మన్య ప్రాంతాలలో జరిపి ప్యాచ్‌వర్క్ మాత్రం మిగిలింది. ఏప్రిల్‌లో విడుదలయే ఈ చిత్రానికి ఆదినారాయణరావు సంగీత దర్శకులు.

కృష్ణ, జగ్గయ్య, బాలయ్య, గుమ్మడి, శాంతారావు, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, అల్లురామలింగయ్య, రాజబాబు, పేకేటి, త్యాగరాజు, రావుగోపాలరావు, చంద్రమోహన్, రాజశ్రీ, విజయనిర్మల, మంజుల, జయంతి యీ చిత్రంలోని ప్రధాన తారాగణం.

త్రిపురనేని మహారథి సంభాషణలు వ్రాస్తున్న ఈ చిత్రానికి శ్రీశ్రీ, కొసరాజు, ఆరుద్ర, ఆదినారాయణరావు పాటలు వ్రాశారు. కెమెరా: వి. యస్. ఆర్. స్వామి, శ్రీ తాడకరామారావు దీనిని తెలంగాణా ప్రాంతంలో విడుదల చేస్తారు.

దాసనవారి 'జీవితరథము' చిత్ర దర్శకుడు పి. డి. ప్రసాద్ ప్రసాద్ ఇంతకు ముందు "శ్రీ వెంకటేశ్వర వైభవం" అనే పూర్ణ నిడివి రంగుల డాక్యుమెంటరీ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన సత్యగాత్మ వద్ద దర్శకత్వ శాఖలో శిక్షణ పొందారు. కొత్త ఆలోచనలుగల చిత్రాలను నిర్మించాలనే సంకల్పంగల తరుణ దర్శకులలో ఒకరు.

మధు కొత్త చిత్రానికి నాలుగు పాటలు

మధు పిక్చర్స్ సంస్థ అధినేత, ప్రముఖ నిర్మాత పి. మల్లికార్జునరావు కొత్త చిత్ర నిర్మాణాన్ని పాటల రికార్డింగ్‌తో ప్రారంభించారు.

